క్లుప్తంగా

గౌతం గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు జాతీయ అవార్డు


అవార్డు అందుకుంటున్న రమేష్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని గౌతం గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు అత్యంత ప్రభావవంతమైన బోధన, అభ్యాస పద్ధతులతో కూడిన పాఠశాల విభాగంలో 2024 సంవత్సరానికి జాతీయ పాఠశాల అవార్డు లభించింది. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యోగేష్ సింగ్, ఎన్‌సీఆర్‌టీ ఢిల్లీ ప్రొఫెసర్ డాక్టర్ సబిత్రా కొత్వాని చేతులమీదుగా గౌతం స్కూల్ చైర్మన్ ఎస్.రమేష్ రెడ్డి అవార్డు అందుకున్నారు.

బుర్రి చైతన్యకు పలువురి శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నల్లగొండ: మున్సిపల్ కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆమె కేక్ కట్ చేశారు. ఆమెకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కొలను ఆనంద్‌రెడ్డి, వంగాల అనిల్‌రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

కేజీబీవీ పరిశీలన

మర్రిగూడ : వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నాలుగు ఇళ్లను పరిశీలించి శిథిలావస్థలో ఉన్న నివాస గృహాల్లో ఎవరూ ఉండకూడదని సూచించారు. అనంతరం 30 పడకల సీహెచ్‌సీని సందర్శించి రోగుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఎంపీడీఓ జి.చినమునయ్య, కార్యదర్శి యూసుఫ్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

3న తమ్మినేని రాక

చిట్యాల : గుండ్రాంపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో 3వ తేదీ నుంచి నిర్వహించనున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా శౌర్య యాత్ర కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విస్తారంగా వర్షాలు.. పొంగిన వాగులు

జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. చాలావరకు చెరువులు, కుంటలు నిండాయి. వర్షాలకు ప్రజలు ఇళ్లనుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

తిప్పర్తి : రెండు రోజులుగా తిప్పర్తి మండల వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో రామలింగాలగూడెం, ఎర్రగడ్డలగూడెం, గంగన్నపాలెం, పజ్జూరు చెరువులు జళకళ సంతరించుకుని అలుగుపోస్తున్నాయి. కాశివారిగూడెం సమీపంలో చెరువుపల్లి చెరువులోకి వెళ్లే ఐబీ కాలువ వర్షాలకు తెగిపోయింది. దీంతో కాశివారిగూడెం వెళ్లే రోడ్డుపై వరద నీరు ప్రవహించి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, స్థానిక తహసీల్దార్ అబేదా బేగం, ఎస్‌ఐ డి.రాజు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మామిడాల గ్రామం వద్ద బ్రిడ్జిపై నుంచి పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి అక్కడికి చేరుకుని జేసీబీ సహాయంతో కొత్త బ్రిడ్జి వద్ద అడ్డుగా ఉన్న మట్టి కుప్పలను తొలగింపజేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు.

కనగల్: మండల వ్యాప్తంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కనగల్ కత్వ, దర్వేశిపురం పుష్కర ఘాట్, పగిడిమర్రి, దోరెపల్లి కనగల్, రేగట్టె, శాబ్దుల్లాపురం వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువు, కుంటల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. బుడుమర్లపల్లి గ్రామానికి చెందిన అనుముల యాదమ్మ ఇంటి గోడ కూలిపోయింది.

కట్టంగూర్ : రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదలకు మండలంలోని పలు గ్రామాల్లో గల చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. ఆదివారం ఈదులూరు గ్రామంలోని చెరువు అలుగు పోసింది.


తిప్పర్తి : తెగిన కాలువను పరిశీలిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి


నార్కట్‌పల్లి: వరద నీటిని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ

కలెక్టర్, ఎస్పీ పరిశీలన

నార్కట్‌పల్లి: మండలంలోని అమ్మనబోలు గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్డుపై నుంచి పారుతున్న వరద నీటిని ఆదివారం కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పరిశీలించారు. రహదారిపై నుంచి నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిన తర్వాతనే వాహనాలను అనుమతించాలని అధికారులకు సూచించారు. వారి వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ బి.సుధాకర్, సీఐ నాగరాజు, ఎస్‌ఐ క్రాంతికుమార్, ఆర్‌ఐ తరుణ్ తదితరులు ఉన్నారు.

వర్షాలకు కూలిన ప్రహరీ

చిట్యాల: మండలంలోని పలు గ్రామాల్లో రెండు రోజులుగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు ఆదివారం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని ఏపూరు గ్రామానికి వెళ్లే రోడ్డులో ఉన్న శ్రీ ఆజనేయస్వామి ఆలయ ప్రహరీ కూలింది.

పారిన మునుగోడు, కొరటికల్ వాగులు

మునుగోడు: మండల వ్యాప్తంగా రెండురోజులుగా కురిసిన వర్షాలకు సోలిపురం, కొరటికల్ వాగులు పారాయి. చండూరు ఆర్డీఓ డి.సుబ్రహ్మణ్యం పారుతున్న వాగులను పరిశీలించారు. అదేవిధంగా కొరటికల్ గ్రామంలో కూలిన ఇంటిని పరిశీలించారు. సోలిపురం వాగు పారడంతో ఆ గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

ఉడతలపల్లి ఊర చెర్వు ఫీడర్ ఛానల్‌కు గండి

చండూరు : గట్టుప్పల్, చండూరు మండలాల్లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనం అతలాకుతలం అవుతున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చండూరు ఆర్డీఓ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఆర్డీఓ సుబ్రహ్మణ్యం అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తూ అప్రమత్తం చేస్తున్నారు. ఉడతలపల్లి గ్రామ ఊర చెర్వు ఫీడర్ చానల్‌కు గండి పడడంతో నీరు వృథాగా పోతోంది. ఇడికూడ దగ్గర రోడ్డుపై గుంత పడడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు షరీఫ్, శ్రీనివాస్‌రెడ్డి గుంతను తాత్కాలికంగా జేసీబీతో పూడ్చి వేయించారు. చండూరు మున్సిపల్ పరిధిలో శిథిలావస్థకు చేరిన రెండు ఇళ్లను గుర్తించి కమిషనర్ మున్వర్ అలీ ఆ కుటుంబాలకు ఇతర ఇళ్లలోకి మార్పించారు. గట్టుప్పల్ మండల కేంద్రం నుంచి వెల్మకన్నె గ్రామ దారిలో వరదకు రోడ్డు కొట్టుకుపోవడంతో తహసీల్దారు రాములు, కార్యదర్శి షఫీ సిబ్బంది సహాయంతో తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు. ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులు వర్షాలకు బయటకు వెళ్లకూడదని తహసీల్దారు రాములు ఎసూచించారు.

శాలిగౌరారం: మండలంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంలో 12.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. లోతట్టు ప్రాంతాల్లోని పంటపొలాల మీదుగా వరదనీరు ప్రవహిస్తుండడంతో వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పలు గ్రామాల్లో లోతట్టులో ఉన్న ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అడ్లూరు పెద్దచెరువు, ఎన్‌జి కొత్తపల్లి కందికుంట, గారెకుంట చెరువులు, మనిమద్దె చెరువు, రామాంజాపురం, గురుజాల చెరువులు పూర్తిస్థాయిలో నిండి అలుగు పోస్తున్నాయి. గురుజాల గ్రామంలోని నాంచారమ్మ కుంట పూర్తిస్థాయిలో నిండి గండిపడింది. దీంతో కుంటలోని వరద నీరు పంట పొలాల మీదుగా ప్రవహించి పంటపొలాలు నీట మునిగాయి. వర్షాలకు మండల సరిహద్దు వెంట ఉన్న మూసీనది ఉధృతంగా ప్రవహిస్తోంది.


మునుగోడు: ఉధృతంగా ప్రవహిస్తున్న సోలిపురం వాగు


చండూరు : ఉడతలపల్లి గ్రామ ఊర చెరువుకు గండి పడి వృథాగా పోతున్న నీళ్లు


కనగల్: పారుతున్న కనగల్ కత్వ


శాలిగౌరారం : అలుగు పోస్తున్న అడ్లూరు పెద్దచెరువు


గట్టుప్పల్ నుంచి వెల్మకన్నె వెళ్లే రోడ్డు తెగడంతో మరమ్మతులు చేయిస్తున్న తహసీల్దారు రాములు


మునుగోడు: కొరటికల్ వాగును పరిశీలిస్తున్న ఆర్డీఓ డి.సుబ్రహ్మణ్యం


చిట్యాల: కూలిన ప్రహరీ


శాలిగౌరారం : అలుగుపోస్తున్న ఎన్‌జి కొత్తపల్లి కందికుంట చెరువు


శాలిగౌరారం : అలుగు పోస్తున్న మనిమద్దె చెరువు


కట్టంగూర్ : అలుగుపోస్తున్న ఈదులూరు చెరువు

దరఖాస్తుల ఆహ్వానం

శాలిగౌరారం: మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో వంటమనిషి(మహిళ)-01 పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జ్ మండల విద్యాధికారి నాగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై, 18 సంవత్సరాలు నిండి, ఎక్కువ మందికి వంట చేసిన అనుభవం కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను ఈ నెల 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కేజీబీవీ ప్రత్యేక అధికారికి అందజేయాలన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్ట్‌కు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ మేక నాగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు ఈ నెల 3వ తేదీ సాయంత్రం .5 గంటల లోపు కేజీబీవీలో ఎస్‌ఓకు దరఖాస్తు ఫారంతోపాటు రెండు పాస్ ఫొటోలు, ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికెట్‌లను అందజేయాలని సూచించారు.

పాఠశాలకు వితరణ

మర్రిగూడ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.బుచ్చయ్య పదవీ విరమణ పొందాడు. ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో బుచ్చయ్య పాఠశాలకు మైక్ సెట్, విద్యార్థులకు టై, బెల్ట్‌లను అందజేశారు. ఉపాధ్యాయుడు మాస బాలరాజు, కె.శ్రీను, నాగేశ్వర్, రామయ్య, వేదవతి, నీలిమ, రేణుక, మృనాలి, నాగేంద్రమ్మ, సుమన, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్రల సమ్మె వాయిదా

మర్రిగూడ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్య మిత్రలు చేపట్టిన నిరవధిక సమ్మె వాయిదా వేస్తున్నట్లు ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య తెలిపారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 2 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామని.. వర్షాల కారణంగా పేద ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదని వైద్యారోగ్యశాఖ మంత్రి ఆదేశానుసారం తమ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు.

సభ్యత్వాల్లో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలపాలి

చిట్యాల: బీజేపీ సభ్యత్వాలను అత్యధికంగా నమోదు చేయించి చిట్యాల మండలాన్ని నల్లగొండ జిల్లాలోనే మొదటి స్థానంలో నిలపాలని బీజేపీ భువనగిరి పార్లమెంట్ ప్రభారి నూకల వెంకట్‌నారాయణరెడ్డి పేర్కొన్నారు. చిట్యాలలో ఆదివారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను అధ్యక్షతన జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలన్నారు. చికిలంమెట్ల అశోక్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఈడుదల మల్లేష్, పాల రవివర్మ, నీలం నరేష్, కందాటి చంద్రారెడ్డి, రాజేష్, సాయి గణేశ్, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


చిట్యాల : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నల్లగొండ రూరల్, రామగిరి(నల్లగొండ): లయన్స్ క్లబ్ భవన్ నల్ల గొండలో ఆదివారం పోలీస్ లయన్స్ పాఠశాల 1982–1990 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి గురువులు గోపిరెడ్డి, మోహన్ రెడ్డి, సత్యవతిలను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, నసీమున్నిసాబేగం, శ్రీదేవి, మంజుల, భాగ్య, సుహాసిని, అనురాధ, మల్లమ్మ, మీనా, జ్యోతి, పుష్పలత, ప్రదీప్, శ్రీనివాస్, గోపి, నరేందర్, పాపయ్య, ప్రసాద్, నాగార్జున, సైదులు, రహీంఖాన్, నూరుద్దీన్, శ్యామ్, స్వామి, నరేష్ శ్యాంసుందర్, శ్రీనివాసచారి, పున్న శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: పట్టణంలోని రవి జూనియర్ కాలేజీకి చెందిన ఇంటర్మీడియట్ 1991–92 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అనంతరం తమకు చదువు చెప్పిన గురువులు జగన్‌మోహన్‌రావు, రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నరేంద్రకుమార్, గోవర్ధన్‌లను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోదుమగడ్డ మాధవరెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, చెరుపల్లి శ్రీనివాస్, బెల్లి సత్తయ్య, బొంతల ఉపేందర్‌రెడ్డి, రాములు, ప్రభాకర్, శ్రీధర్, నాగరాజు, కవిత, లక్ష్మీ, కవితరెడ్డి పాల్గొన్నారు.


నల్లగొండలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వైభవంగా కంఠమహేశ్వర స్వామి కల్యాణం

కట్టంగూర్ : శ్రీ కంఠమహేశ్వర–సురమాంబ దేవి కల్యాణాన్ని కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో ఆదివారం గౌడ కులస్తులు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన వనం మైసమ్మ, రేణుకా ఎల్లమ్మ, కంఠమహేశ్వర స్వామి ఆలయాల్లో గ్రామస్తులు బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ.50వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐతగోని నారాయణ, గుడుగుంట్ల వెంకన్న, చింత వెంకటనర్సయ్య ఉన్నారు.


వేడుకల్లో పాల్గొన్న ఈదులూరు గ్రామస్తులు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నకిరేకల్ పట్టణంలోని వివిధ వార్డుల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆదివారం ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ప్రజలు అత్యవసర సమయంలో తనను గానీ, క్యాంప్ కార్యాలయంలోని సిబ్బందిని గానీ సంప్రదించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బాలయ్య, వార్డు కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.


నకిరేకల్ బస్టాండ్ సమీపంలో వరద నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

యోగాసన పోటీలకు ఎంపిక

నల్లగొండ టూటౌన్: యోగా అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో యోగాసన పోటీలను అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 60 మంది పాల్గొనగా ప్రతిభ కనబర్చినవారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 7, 8 తేదీల్లో హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని నర్సిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ రాజశేఖర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


యోగాసనాలు వేస్తున్న అభ్యర్థులు

'కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయింది'

కనగల్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నల్లగొండ నియోజకవర్గంలో అన్ని పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా రూ.1350 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయించి వాటిలో కొన్ని ప్రారంభించామన్నారు. సుమారు రూ.90 కోట్లతో పూర్తి చేసిన ఐటీ హబ్ నిరుపయోగంగా వదిలేశారన్నారు. నల్లగొండలో రూ.93 కోట్లతో కళాభారతి పనులు, రూ.224 కోట్లతో పానగల్ ఉదయ సముద్రం సుందరీకరణ పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ పాలకూరి సైదులు, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాసరెడ్డి, పేర్ల అశోక్, గ్రామశాఖ అధ్యక్షులు దోమలపల్లి యాదగిరి, మండలి పెద్దులు, యూత్ అధ్యక్షుడు చనగాని నాగరాజు నక్కల రమేష్, శంకర్‌నాథ్, కిషన్, రాయల గిరి, కిరణ్ నర్సింగ్ మహేష్, మధు, శివశంకర్ పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ చైర్మన్

నల్లగొండ: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆదివారం రాజ్‌భవన్‌లో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి కలిసి సన్మానించారు. అనంతరం త్రిపుర వరద బాధితులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వేయి కుటుంబాలకు సరిపడా దుస్తులు వంట సామగ్రి, నిత్యావసరాలు అందజేసే కార్యక్రమాన్ని గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన వెంట అజయ్ మిశ్రా, బుర్ర వెంకటేశ్వర్లు ఉన్నారు.


గవర్నర్‌ను సన్మానిస్తున్న అమరేందర్‌రెడ్డి

ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

నల్లగొండ క్రైం: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పట్టణ శాంతి సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండప నిర్వాహకులు విగ్రహ నిర్వహణకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు వివరాలు https://policeportal.tspolice.gov.in/index.htm వెబ్‌సైట్‌లో పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, టూటౌన్ సీఐ డేనియల్, ట్రాఫిక్ సీఐ క్రాంతికుమార్, ఎస్‌ఐలు సందీప్, శంకర్, సురేష్, మానస పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు

నల్లగొండ : పట్టణంలోని ఎన్జీఆర్ కాలనీలో శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా మహిళలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు ఎల్లమ్మ గుడిలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.

చిట్యాల: మండలంలోని ఆరెగూడెం, వెంబాయి గ్రామాల్లో ఆదివారం బోనాల పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. బోనాల కుండలను వేప మండలతో అలంకరించి డప్పుచప్పులతో గ్రామ శివారులోని గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. సిందే ఆంజనేయులు, అర్రూరి శ్రీను, మోకిడి వినయ్‌కుమార్, ముదాల తిరుమలేష్, కొలను జనార్దన్‌రెడ్డి, అర్రూరీ రవి పాల్గొన్నారు.


నల్లగొండ : బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి


చిట్యాల: ఆరెగూడెంలో బోనాలతో వెళ్తున్న మహిళలు

నేటి నుంచి ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర

నల్లగొండ టౌన్: సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ, విద్యా రంగ పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే మోటారు సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ కుంచం కావ్య పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని బాలికల హాస్టల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పోరుయాత్ర 2న మునుగోడు నియోజకవర్గం చండూరులో ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో కొనసాగుతుందన్నారు. పావని, స్పందన, దివ్య, జ్యోతి, సింధు పాల్గొన్నారు.